9న ప్రభుత్వ ఐటిఐ వసతిగృహం ప్రారంభం

విశాలాంధ్ర-పలాస : స్థానిక డా.వి.కణితీస్ ప్రభుత్వ ఐటిఐ ఎదురుగా లయన్స్‌క్లబ్ నిధులతో నూతనంగా నిర్మించిన ఐటిఐ వసతి గృహంను ఈ నెల 9వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభిస్తారని దివంగత మాజీ ఎం.పి డాక్టర్ కణితి విశ్వనాథం సోదరుడు ఐటిఐ ట్రస్టు చైర్మన్ డాక్టర్ కణితి హేమాచలం, కుమారుడు కణితి రాజేంద్ర, కుమార్తె శారదలు తెలిపారు. గురువారం విలేకరులతో హేమాచలం మాట్లాడుతూ తమ సోదరుడు మానసక పుత్రిక ఐటిఐ అని, ఈ ప్రాంత పేద విద్యార్థులు సాంకేతిక పరంగా అభివృద్ధి చెందేందుకు 1980 దశకంలో ప్రైవేటు ఐటిఐ ప్రారంభించి వేలాది మంది విద్యార్థులకు దారి చూపించారని గుర్తు చేశారు. పదేళ్ల క్రితం కోట్లాది రూపాయలు విలువ చేసే ఆస్తులు, శాశ్విత భవనాలతో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి పాలనలో ప్రభుత్వపరం చేశారని, ఆయన తుది శ్వాస విడిచే వరకు ఐటిఐ అభివృద్ధిని కాంక్షించారని అన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఐటిఐ చదువుకునే విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని తెలుసుకొని ఐటిఐ ఎదురుగా గల ప్రభుత్వ స్థలంలో అంతర్జాతీయ లయన్‌క్లబ్ నిధులతో వసతి గృహం నిర్మాణం చేపట్టామని, అది పూర్తికాకుండానే అన్నయ్య డాక్టర్ విశ్వనాథం మృతి చెందడం తమ కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. భౌతికదంగా ఆయన లేకపోయినా ఐటిఐ భవన రూపంలో చిరస్థాయిగా ప్రజలు, విద్యార్థుల గుండెల్లో నిలిచిపోతారని అన్నారు. వసతిగృహ భవనం అన్ని హంగులతో పూర్తి చేశామని, ప్రారంభించేందుకు సిద్ధం చేశామని అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి డాక్టర్ కణితి విశ్వనాథం కుటుంబ సభ్యులతో పాటు జిల్లా ఎం.పి కింజరాపు రామ్మోహనాయుడు, లయన్స్ ఇంటర్ నేషనల్ ట్రస్టి బోర్డు సభ్యులు ఎం.విజయకుమార్‌రాజు, లయన్స్ గవర్నర్ డాక్టర్ ఎ.గోపాలరావు, కమిషనం, మాజీ అఫిషియో సెక్రటరీ హనుమంతు అరుణ్‌కుమార్, ఎంప్లాయిమెంట్ మరియు ట్రెనింగ్ డైరెక్టర్ బి.నవ్య, జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లఠ్‌కర్, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబులు పాల్గొంటారని తెలిపారు.

గిరిజనుల సమస్యలన్నీ పరిష్కరిస్తా...

- సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్,
సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : గిరిజన గ్రామాల్లో ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరించేలా చూస్తానని జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ పేర్కొన్నారు. గురువారం సారవకోట మండలం మాలువ సచివాలయం పరిధి నౌతళ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిజిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మరియు సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ హాజర య్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి తిరిగినప్పుడు గిరిజన వీధుల్లో.. త్రాగునీటి సమస్య ఉందని... అందుకోసం బోర్లు మంజూరు చేయాలని అలాగే కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని వేడుకున్నారు. వెంటనే ఎమ్మెల్యే కృష్ణ దాస్ ప్రాజెక్ట్ అధికారిని ఫోన్ చేసి ఆయా గిరిజన వీధుల్లో బోర్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా అందుకు సానుకూలంగా అధికారులు స్పందించారు. అలాగే అంగన్వాడి భవనం నంకు వెనక నుండి ద్వారం ఏర్పాటు చేయాలని కోరగా ఆర్ వో యం అధికారికి ఫోన్ చేసి రూ.25 వేలు మంజూరు చేయించారు. అలాగే సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి సక్రమంగా పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని లబ్ధిదారు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా సంతోషంగా ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండలం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు తెలియజేయండి : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 ప్రక్రియలో అభ్యంతరాలు ఉంటే తమకు తెలియజేయాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేశ్ లాఠకర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఈనెల 14న 5వేల 850 కంట్రోల్ యూనిట్లు రానున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారని వాటిని పొందవలసి తెలిపారు. యూనిట్లు స్వీకరించే సమయాన్ని ముందుగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ స్టేషన్ల రెగ్యులైజేషన్ ప్రక్రియలో భాగంగా అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో అన్ని పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించ నున్నట్లు చెప్పారు. అలాగే ఈ నెల 15న డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరాలను మీకు అందజేయడం జరుగుతుందని, జిల్లాస్థాయిలో ఈ నెల 20న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అందులో ప్రతినిధుల అభ్యంతరా లను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి ఏమైనా సమస్యలు తమ దృష్టికి వస్తే వాటిని పరిష్కరిస్తా మని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని ఇప్పిలి గ్రామానికి చెందిన బి.ఎల్.ఓలు విధులను సక్రమంగా నిర్వహించడం లేదని బి.జె.పి పార్టీ ప్రతినిధి ఫిర్యాదు చేయగా, టిడిపి పార్టీ ప్రతినిధి ఓటర్ల జాబితాలోని తొలగింపులు, డూప్లికేట్ ఓటర్లకు సంబంధించి పెండింగులో ఉన్నవాటిని త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టరును కోరారు. జిల్లాలో వచ్చిన అన్ని క్లెయిములు, అభ్యంతరాలను పరిశీలించి త్వరిత గతిన పూర్తిచేసేలా సంబంధిత మండల తహశీల్దార్లను ఆదేశించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. బి.ఎల్.ఓ యాప్ లోని అన్ని చేర్పులు, తొలగింపులు మరియు సవరణ ఓటర్ల వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించినట్లు చెప్పారు. తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రి యను మరోమారు పున:పరిశీలన చేసి సరిచేసిన వాటిని జాబితాలోకి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. మురళీకృష్ణ, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి ప్రభుత్వాలు పెద్ద పీఠ వేస్తున్నాయి

అస్సాం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ
కోత రవికుమార్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రస్తుతం విద్యా రంగానికి ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని సీనియర్ ఐఏఎస్ అధికారి, అస్సాం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కోత రవికుమార్ అన్నారు. గురువారం సంతబొమ్మాలి మండలం దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023, 2024 విద్యా సంవత్సరంలో 10 తరగతిలో ఉత్తమ ర్యాంకింగులు సాధించిన విద్యా ర్థులకు కోత అప్పన్న మహాలక్ష్మమ్మ మెమోరియల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆయన నగదు బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఇదే ప్రాంతంలో పుట్టి, పెరిగి, ఇదే పాఠశాలలో 1981 వ సంవత్సరం వరకు చదివి, తరువాత ఐఏఎస్ ర్యాంకు సాధించానని విద్యార్థులకు తెలియజేశారు. పట్టుదల కృషి ఉంటే ఎంతో ఉన్నత స్థానానికి వెళ్ళవచ్చని, విద్యార్థు లందరూ ఉన్నత చదువులు చదివి తాము చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, తన గ్రామానికి పేరు ప్రఖ్యా తులు తెచ్చి తీసుకురావాలని ఆయన కోరారు. విద్యార్థినిలకు మొదటి బహుమతిగా కానూరి సాధనప్రియకు రూ.5000లు జ్ఞాపిక, రెండవ బహుమతిగా కింజరాపు కావ్యశ్రీకు 3000 రూపాయలు జ్ఞాపిక, తృతీయ బహుమతిగా కొన్ని చాందినికి 2000 రూపాయలు జ్ఞాపికను రవి అందజేసారు. అలాగే ప్రతి ఏడాది బాలికలకు అందజేస్తున్న లమ్మత చిన్నయ్య, నారాయణమ్మ నగదు పురస్కారాన్ని కింజరాపు దివ్య, చైతన్య నాయకో, కర్రీ మనీషా లకు రూ. రెండు వేలు చొప్పున అంద జేశారు. కార్యక్రమంలో నాబార్డు విజయనగరం డి.డి.ఎం. నాగార్జున, స్థానిక ప్రజా ప్రతినిధులు మార్పు అశోక్ చక్రవర్తి, అప్పలస్వామి, అప్పలరాజు, వసంతరావు, సతీష్‌లతోపాటు సంస్థ ప్రతినిధులు కోత మధుసూదన్‌రావు కోత మురళి కోత ధర్మారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పలాస బ్రాంచిలో రూ. 200 కోట్లు రుణాల లక్ష్యం

బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్
మేనేజర్ పి ఎం పఠాన్

విశాలాంధ్ర-పలాస: పలాస బ్రాంచిలో ఈ ఏడాది రూ. 200 కోట్లు రుణాలు మంజూరు చేసేందుకు లక్ష్యం కాగా ఇప్పటి వరకు సుమారు రూ. 100 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ జనరల్ మేనేజర్, విశాఖపట్నం రీజనల్ మేనేజర్ పి ఎం పఠాన్ తెలిపారు. గురువారం కాశీబుగ్గ ప్రైవేట్ కళ్యాణ మండపంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో వ్యాపారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస బ్రాంచిలో వ్యాపార లావాదేవీలు బ్రహ్మాండం గా జరుగుతున్నాయని చెప్పారు. రైస్ మిల్లర్లుకు 0.4 శాతం బ్యాంక్ గ్యారంటీ కమిషన్ తీసుకుంటున్నామని చెప్పారు. ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వసూలు చేస్తున్నామని చెప్పారు. జీడి వ్యాపారులకు 8.90 శాతం వడ్డీ పై వ్యాపార రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గృహాలపై 8.60 శాతం వడ్డీతో రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా సిద్ధంగా ఉందన్నారు. జీడి, రైస్ మిల్లర్లుకు 50 శాతం రాయితీ పై రుణాలు మంజూరు చేస్తామన్నారు. డిజిటల్ రుణాలు అందుబాటులో ఉన్నాయని, కేవలం రెండు గంటల్లో కారు రుణాలు అందిస్తామన్నారు. బ్యాంక్ అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యాపారులకు కోరారు. వ్యాపారులకు అండగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఉంటుందని, మిగతా బ్యాంకులకు కన్నా వడ్డీ తక్కువగా ఉంటుందని చెప్పారు. సమావేశంలో హైదరాబాద్ జోనల్ ఎజిఎం ప్రవీణ్ కుమార్ రాహుల్, విశాఖపట్నం ఎంఎస్ ఎంఈ రీజనల్ మేనేజర్ హాన్స్ నాయక్, పలాస బ్రాంచ్ మేనేజర్ ఎంవిఆర్ మూర్తి, గొర్రెల సూకయ్య, సప్పటి జోగారావు, వ్యాపారులు, బ్యాంక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని వినతి

విశాలాంధ్ర-కవిటి: ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద్ రావు కు ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీ, ఒడియా డి.ఐ. దుర్గాప్రసాద్ చౌధురి ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి కలిసి వినతిపత్రం అందజేశారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మూడు గిరిజన సంక్షేమశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 8 ప్రాథమిక పాఠశాలలో వివిధ కేటగిరిలో ఖాళీ గా ఉన్న 38 ఒడియా ఉపాధ్యాయ పోస్టులు గతంలో జరిగిన డీఎస్సీ 2012,2014,2018 లలో నోటిఫై చేయనందున ఇప్పుడు ఒడియా గిరిజన విద్యార్థులకు బోధించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులు కొరత ఏర్పడిందని అన్నారు.వచ్చే రెండు సంవత్సరాల లో పనిచేస్తున్న 15 మంది ఒడియా ఉపాధ్యాయు లలో 10 మంది ఉపాధ్యాయులు పదవి విరమణ చేసిన తరువాత ఉపాధ్యాయుల కొరత వలన విద్య బోధన పై తీవ్రంగా ప్రభావం పడుతుందని కావున రాబోయే డి ఎస్ సి లో ఖాళీ గా ఉన్న 38 పోస్టులు భర్తీ చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కి వినతి అందజేశారు. వెనుకపై మంత్రి స్పందిస్తూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారితో మాట్లడి ఖాళీ గా ఉన్న అన్ని ఒడియా పోస్టులు డి.ఎస్.సిలా భర్తీ చేయుటకు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజపురం ఎంపీటీసీ ఎస్ క్రిష్ణా రావు, సోమేశ్వరరావు పాల్గోన్నారు.

వైసిపి గూటికి చేరిన బీజేపీ జైప్రతాప్

- స్పీకర్ సమక్షంలో పార్టీలోకి చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికిన తమ్మినేని చిరంజీవి నాగ్

విశాలాంధ్ర-ఆమదాలవలస/పొందూరు: పొందూరు మేజర్ పంచాయితీకి చెందిన రాష్ట్ర బిజేపి కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు,రాష్ట్ర వీవర్ సెల్ సభ్యులు బందారు జై ప్రతాప్ కుమార్ వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఆమదాలవలసలో స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకుని పార్టీలోకి చేరారు. ఆయన కొద్ది నెలల క్రితమే బిజేపి పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ వైసిపి కండువా కప్పి ప్రతాప్ కుమార్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా జీవితంలో సమాజ సేవలో పాలు పంచుకుంటూ విద్యార్థి నాయకుడిగా ప్రతాప్ సేవలను స్పీకర్ తమ్మినేని అభినందించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైసిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మరిన్ని సేవలు అందించి 2024 ఎన్నికల్లో తమ్మినేని సీతారాం ను మళ్ళీ గెలిపించేందుకు కృషి చేస్తానని అన్నారు.మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి తమ్మినేని సీతారాం కే సాధ్యమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీలో చేరానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, ఉప సర్పంచ్ అనకాపల్లి గోవింద్,ఎ .ఎం.సి చైర్మెన్ బాడాన సునీల్,ఉప ఎంపీపీ వండాన వెంకట రావు, వండాన సూరపు నాయుడు, మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి ప్రసాద్, బొడ్డేపల్లి జనార్ధన్, అనకాపల్లి సత్తిబాబు, అనకాపల్లి చిన్న స్వామి, పోలయ్య, అనకాపల్లి దుర్గారావు, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ రాంబిల్లి అప్పారావు, వార్డు మెంబర్ మద్దిల రాధ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 విజయంతో దేశానికి కీర్తిప్రతిష్టలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : చంద్రయాన్-3, ఆదిత్య ఎల్ 1 విజయం తో దేశ కీర్తి ప్రతిష్టలు ఉన్నత శిఖరాలకు చేరుకుందని శ్రీకాకుళం జిల్లా అరసవల్లి ట్రస్ట్ బోర్డు నెంబర్ నెమలిపురి కోటేశ్వర చౌదరి అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు సాదించిన ఘన విజయం తో ప్రపంచం మొత్తం దేశం వైపు చూసేలా చేశారన్నారు. చంద్రయాన్ -3, ఆదిత్య ఎల్ 1 విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. చంద్రయాన్-3 ప్రయోగం తర్వాత ఇస్రో చేపట్టిన మొదటి ప్రయోగం ఆదిత్య-ఎల్ 1 అన్నారు. అంతేకాదు, సూర్యుడిపైకి మొదటిసారి ఇస్రో పంపుతోన్న ఉపగ్రహం ప్రపంచచరిత్రలో సువార్ణాక్షరాలతో నిలిచిపోతుందన్నారు. ఇక, శాస్త్రవేత్తల ప్రయత్నంతో పాటు అరసవల్లి సూర్య నారాయణ స్వామి ఆశీస్సులు మెండుగా ఉంటాయని, సమస్త జీవ కోటిని కాపాడే సూర్య నారాయణ స్వామి కి మరో పేరు ఆదిత్య అని కూడా అంటారు. అదే పేరును భారత శాస్త్ర వేత్తలు ఆదిత్య ఎల్ 1 అని పెట్టడంతో విజయానికి శుభసూచికవుతుందని కోటేశ్వర చౌదరి అభిప్రాయం వ్యక్తం చేశారు.

అరబిందో ఫార్మా ఆర్వో ప్లాంట్ వితరణ

విశాలాంధ్ర-రణస్థలం : మండలం, పైడిభీమవరం పంచాయతీలో ఉన్న అరోబిందో ఫార్మా అనుబంధ సంస్థ అయిన శ్రేయాస్ ఇండస్ట్రీస్ వారు- ఆక్సిస్ క్లినికాల్స్ లిమిటెడ్ మద్దతుతో సామజిక బాధ్యతలో భాగంగా కొండములగాం గ్రామం లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది మరియు తరుచు వచ్చు పేషెంట్స్ అందరికి ఉపోయోగపడేలా మూడు లక్షల విలువైన 1000 ఆర్వో తాగునీటి ప్లాంట్ ను అరోబిందో ఫార్మా అండ్ శ్రేయాస్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు సీహెచ్‌సీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వి.ప్రసాదరావుకు అందజేశారు. రణస్థలం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కూడా అయిదు లక్షల విలువ చేసే కంప్యూటర్స్ అండ్ ఆఫీస్ ఫర్నిచర్ ను సబ్ రిజిస్టర్ కె. వేణుకి అందజేశారు. సీహెచ్‌సీ ఆసుపత్రి మరియు సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబంది, ఆరోబిందో మేనేజ్మెంట్ హెడ్స్ నిత్యానంద రెడ్డి, శరత్ చంద్రారెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

ఆకు ముడత పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు పాటించాలి

వ్యవసాయ అధికారి బొర్ర నరసింహమూర్తి

విశాలాంధ్ర-కవిటి: ఆకు ముడత పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు పాటించాలని సోంపేట మండల వ్యవసాయ అధికారి బొర్ర నరసింహమూర్తి రైతులకు సూచించారు. ఈ మేరకు గురువారం బొరివంక, బెజ్జిపుట్టుగ గ్రామ పొలాల్లో నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్న వరి పొలాల్లో ఆకుముడత తెగులును గమనించారు. ఈ ఆకు ముడత పురుగు వాతావరణం అనుకూలంగానూ అలాగే యూరియా వాడకం అధికంగా ఉన్నందువలన ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ముందుగా నత్రజని ఎరువు వాడకం అదుపులో ఉంచాలనీ రైతులకు సూచించారు. ఈ పురుగు ఆశించినందువలన ఆకు నిలువునా మడత చేసి లోపల పత్రహరితం గీకి తినుటవలన ఆకులు తెల్లగా వెల్లవేసినట్టు కనిపిస్తాయని తెలిపారు. దీని నివారణకు క్లోరోపైరిఫాస్ రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటికి గాని అలాగే ఉధృతి ఎక్కువగా ఉంటే ప్రొఫేనోఫాస్ రెండు మిల్లీలీటర్లు గాని రెండు మిల్లీలీటర్లు గాని ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా బెజ్జిపుట్టుగ వ్యవసాయ సహాయకులు బొర్ర అమూల్య రైతు మాదిన రవి పంట పొలాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి లక్షణాలు పరిశీలించిగా వ్యవసాయ అధికారి బి నరసింహమూర్తి రైతులకు సూచనలు సలహాలు అందజేశారు.

పింఛన్ అందక పెన్షనర్ల ఇబ్బందులు

విశాలాంధ్ర-ఆమదాలవలస : వృద్ధాప్యంలో నెలవారి మందులు కొనుక్కునేందుకు పింఛన్లు అందక రిటైర్డ్ ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితులు గమనించి తక్షణమే పింఛన్లు విడుదల చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిమ్మి నాయుడు, బొడ్డేపల్లి జనార్ధన్ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వృద్ధాప్యంలో అనేక సమస్యలతో బాధపడుతూ మందులు కొనుగోలు చేసుకునేందుకు డబ్బులు లేక మానసికంగా శారీరకంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. భారత రాజ్యాంగం ప్రకారం రిటైర్మెంట్ తరువాత గౌరవప్రదమైన జీవనం గడుపుటకు గాను ప్రతి నెల 1వ తేదీన పింఛన్ చెల్లించాలని సుప్రీం కోర్టు 1982 డిసెంబర్ 17న ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. సుప్రీం ఆదేశాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం పక్కనపెట్టి పింఛన్ల చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. పట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయుల పెంక్షన్లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైర్డ్ పెన్షనర్ల ను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వ ము మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెన్షనర్ల పైన నిర్లక్ష్య వైఖరి విడనాడాలని హెచ్ వి సత్యనారాయణ ఆ ప్రకటనలో తెలిపారు.

కిడ్నీ మార్పిడి కోసం ఆర్థిక సాయం : అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఉదారత

విశాలాంధ్ర -కవిటి : మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ రౌలో కు కిడ్నీ మార్పిడి కోసం ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు16వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు.మాణిక్యపురం గ్రామానికి చెందిన ఋషిరౌలో కుమారుడు సంతోష్ కుమార్ రౌలో కు ఒక కిడ్నీ మార్పిడి చేయాల్సిన పరిస్థితి రావడంతో విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.కుమారుడి పరిస్థితి తెలుసుకున్న తల్లి కలత చెంది ఇటీవల మృతి చెందింది.సంతోష్ కుమార్ రౌలో పెదనాన్న కిడ్నీ మ్యాచ్ అవ్వడంతో కిడ్నీ దానంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.కిడ్నీ మార్పిడి చేసేందుకు సుమారు12 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.నిరుపేద కుటుంబం కావడంతో దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. విషయాన్ని తెలుసుకున్న ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు కృష్ణమూర్తిరౌలో,కొరికాన ఆనందరావు విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రికి చేరుకొని 16 వేల రూపాయలు సంతోష్ కుమార్ రౌలో కు అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ కు పలువురు అభినందించారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి సంతోష్ కుమార్ రౌలో కు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు కోరారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం గంగువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. వల్లభరావుకి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా పాఠశాల సాంఘిక శాస్త్ర సహోపాధ్యాయులు ఎం. షణ్ముఖరావు అధ్యక్షతన పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు, మరియు రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు రామరాజు మాస్టారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు ఎంతగానో కృషి చేశారని, ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తారకేశ్వరరావు వాసుదేవరావు, చంద్రరావు, శశివర్ణ, శారద, లక్ష్మణరావు, శంకర్రావు, శ్యాం, బాలమణి విద్యార్థులు పాల్గొన్నారు.

జెఆర్‌పురంలో బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-రణస్థలం:జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురువారం జెఆర్ పురం, లంకపేట గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కిమిడి కళా వెంకటరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యి షూరిటీ బాండ్ పత్రాలను ఇంటి ఇంటి వెళ్లి లబ్ధిదారులను కలసి ప్రతీ కుటుంబానికి ఈ బాండ్ పత్రాలు అందజేశారు. అదేవిధంగా ప్రతి కుటుంబం ఎంత మేరకు లబ్ది పొందుతారో తెలియజేసేలా క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఇతర మండల ముఖ్య నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ బెర్త్ నిర్మాణానికి ఎమ్మెల్సీ దువ్వాడ పూజలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మూలపేటలో నిర్మాణం అవుతున్న మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు ఒకటవ బెర్త్ నిర్మాణానికి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు పూజలు నిర్వహించారు. ఇప్పటికే వాటర్ బ్రేకింగ్ పనులు పూర్తికాగా, బెర్త్ నిర్మాణం పనులకు సంబంధిత యాజమాన్యం పనులను చేపట్టేందుకు సమా యత్తమయ్యారు. ఈమేరకు సంస్థ యాజమాన్యం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు జనరల్ మేనేజర్ శంకర్ తో పాటు పోర్ట్ యాజమాన్యం, సిబ్బంది ఉన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

విశాలాంధ్ర-పలాస : పలాస మండలం కేధారిపురం గ్రామ సర్పంచ్ తండ్రి బోదంగి లక్ష్మణరావు, మందస మండలం మకరజోల గ్రామానికి చెందిన కొండల నారాయణమ్మ, నారాయణపురం గ్రామానికి చెందిన మడియా రత్నాలు, గెడ్డలూరు గ్రామానికి చెందిన పిచ్చుక అప్పలమ్మ, వంక దానమ్మ, వి వి.ఆర్ పురం గ్రామానికి చెందిన ఇప్పిలి ఎల్లమ్మ, కొత్తపల్లి గ్రామానికి చెందిన శశిరేఖ ఫాణిగ్రాహి, పోలేటి మౌనిక ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు గురు వారం మృతుల కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతులకు గల కారణాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసు కున్నారు. ఆయనతోపాటు ఎంపీపీ దానయ్య, సర్పంచ్ బోడసింగి ధనుంజయ, వైసిపి నాయ కులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ సెలక్షన్స్

విశాలాంధ్ర-టెక్కలి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో మండల స్థాయి అండర్ 14, 17 బాల బాలికలు ఎంపికలను టెక్కలి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నిర్వహించారు. దీనిలో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ టెన్నికాయిట్, యోగ ఆటలకు సెలక్షన్స్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి డి తులసిరావు, ఎంఈఓ 2 డి చిన్నారావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.నాగభూషణరావు, నియోజకవర్గ ఇన్చార్జి బి నారాయణరావు, మండల ఎం యస్ ఓ కె కె రామిరెడ్డి, పిడీస్ జగ్గమ్మ, రాజా, ఆదిశేషు, సూర్యకాంతం, నీలకంఠేశ్వరరావు, రమేష్, నీలయ్య, జగదీష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మాడలో కింజరాపును కలిసిన కలమట

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం నియోజికవర్గ టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట.వెంకటరమణ బుధవారం నిమ్మాడలో దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో చేపట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ, మహిళా శక్తి, పార్టీ కార్యక్రమాలను వివరించారు. నియోజిక వర్గ తాజా రాజకీయ పరిస్తితిపై తాను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు వివరించినట్లు కలమట మీడియాకు తెలిపారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచాయతీ చొక్కరి వారి పేట గ్రామంలో వేంచేసి ఉన్న రాధాకృష్ణ ఆలయంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయం పీఠాధిపతి చొక్కారి గణపతిరావు ఆధ్వర్యంలో ప్రాత కాలం నుంచి జెండా వందనం, విగ్రహం తిరువీధి కార్యక్రమం, గణపతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు కంచు మోజు రామ్మోహన్‌రావు, బ్రహ్మశ్రీ శంబాణ హేమచంద్ర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన విలక్షణానంద స్వామి ఎ. తేజారావు, భగవద్గీత ప్రచారకులు సూరడ ధనరాజు మాస్టారు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అక్కడ రాంప్రసాద రావు, ఎంపీటీసీ సూరాడ రాజారావుతో పాటు భక్తులు పాల్గొన్నారు. అనంతరం కోలాటం డ్యాన్స్, భజన కాలక్షేపం చేశారు.

రణస్థలం: కృష్ణాష్టమి సందర్భంగా గురువారం ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే సంబరంలో విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగులు కలిపిన వసంత నీళ్ళు పోస్తూ ఉంటే విద్యార్థులు ఉట్టి కొట్టడానికి చూపించే ఉత్సాహం అందరిలో ఆనందం వెల్లివిరిసేలా చేసింది. ముఖ్యంగా స్కూల్ చైర్మన్ ఎన్ఈఆర్ ప్రోత్సాహంతో కేరింతల నడుమ కార్యక్రమం ఆద్యాంతం ఆహ్లాదంగా సాగింది, కార్యక్రమంలో డైరెక్టర్ తేజబాబు, సర్పంచ్ రజని ఎన్ఈఆర్,

ప్రిన్సిపాల్ శ్రీదేవి మహంతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మందస: మందస రాజగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాదయ ధర్మదాయ శాఖ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అర్చకులు నిర్మో పాణిగ్రాహి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయం ప్రాంగణంలో నారాయణసేవా కార్యక్రమంలో నిర్వహించారు.

సోంపేట : కంచిలి మండల కేంద్రంలో గల శ్రీకృష్ణ మందిరంలో జన్మాష్టమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా

నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి బాలకృష్ణునికి ఉంజల్ సేవ నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు కూర్చున్నారు. ఈ వేడుకలకు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, కంచిలి, సోంపేట ఎంపీపీలు డాక్టర్ నిమ్మనదాసు, పైల దేవదాసురెడ్డి, బాబూరావు, కడియాల ప్రకాష్, సోంపేట జెడ్పీటీసీ తడక యశోద జోగారావు, కంచిలి జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు పెద్దసంఖ్యలో యాదవ సామాజికవర్గ యువకులు పాల్గొన్నారు. అనంతరం భారీ స్థాయిలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

గుణుపూర్ పాసింజర్ నిలుపుదలకు ఎంపీ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: నాలుగు మండలాలకు ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండి, జాతీయ రహదారికి అనుకొని ఉన్న హరిశ్చంద్రపురం రైలు నిలయంలో గుణుపూర్ పాసింజర్ రైలును ఆపేందుకు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు చర్యలు తీసుకోవాలని ఆయా మండలాల ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు. హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ జాతీయ రహదారికి అనుకొని ఉండడంతో కోటబొమ్మాళి, టెక్కలి, సారవకోట, సరసన్నపేట మండలాలకు చెందిన ప్రజలకు విశాఖపట్నం వెళ్ళి వచ్చేందుకు ఎంతో సౌకర్యంగా ఉన్న ఈ రైలును ఈ రైలు స్టేషన్‌లో ఆపాలని ఇప్పటి వరకు ఎంతో మంది ప్రజాప్రతినిధులను, రైల్వే అధికారులను వినతి పత్రాలు అందజేసిన వరకు పట్టించుకోలేదని వారు వాపోయారు. ప్రస్తుత పరిస్థితిల్లో కోటబొమ్మాళి నుంచి విశాఖపట్నం బస్సులో ప్రయాణించాలంటే రూ. 260అవుతుందని అదే రైలులో వెళితే కేవలం రూ. 60లు మాత్రమేనన్నారు. గతంలో శ్రీకాకుళం జిల్లాలోగల దూషి రైల్వే స్టేషన్‌లో గుణుపూర్ రైలు అగేందుకు చర్యలు తీసుకున్న ఎంపీ, అలాగే జిల్లాలో పలు రైల్వేస్టేషన్‌ల అభివృద్ధికి కృషిచేసిన ఎంపీ, తన సొంత మండలంలోగల హరిశ్చంద్రపురం రైలు నిలయంలో అపేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవేదన వ్యక్తం చేశారు.

పర్యాటక అభివృద్ధితోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

- ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈడి. ఎ.ఎల్.మల్‌రెడ్డి

విశాలాంధ్ర-గార : శ్రీకాకుళం జిల్లాలో ఎన్నో ఆకర్షణీయ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్ మల్ రెడ్డి అన్నారు. గురువారం తన పర్యటనలో భాగంగా శ్రీకాకుళం జిల్లా గార మండలంలో సాలి హుండం గ్రామంలో పర్యాటక శాఖకు చెందిన బౌద్ధరామం, వసతి గదులను ఆంధ్రప్రదేశ్ టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ ఎల్ మల్ రెడ్డి సందర్శించారు. ఈ ప్రాంగణాన్ని పర్యాటకులకు త్వరితగతిన అప్పగించేలే చర్యలు

చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం కొండ పై శ్రీ వేణుగోపాల స్వామి గుడి దగ్గర ఉన్న టూరిజం రిసార్ట్స్‌ను కూడా సందర్శించి చుట్టూ ఉన్న ప్రకృతిని చూసి ఆశ్చర్య ముగ్ధులయ్యారు. అలాగే కళింగపట్నం బీచ్‌ను కూడా సందర్శించారు. ఈ బీచ్‌ను కూడా పర్యాటకులకు అనుగుణంగా చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భారత దేశంలో పర్యాటక రంగం అత్యంత వేగవంతంగా వృద్ధి చెందుతోంది. పర్యాటక రంగం వలన వ్యాపారాభివృద్ధి జరిగి ప్రభుత్వానికి ఆదాయవనరులు సమకూరుతాయని, అలాగే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ నేపథ్యంలో యువ పర్యాటక క్లబ్బుల ఏర్పాటు వలన శ్రీకాకుళం లోని పర్యాటక ప్రదేశాలకు విస్తృత ప్రచారం జరగడంతో గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో మరింత పర్యాటక అభివృద్ధికి మెండుగా అవకాశాలు ఉన్నాయన్నారు. సాలిహుండం, కళింగపట్నంలో పర్యాటకుల సంఖ్య వివరాలను జిల్లా పర్యాటక అధికారి నడిమింటి నారాయణరావుని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన లో టూరిజం ఇ.ఇ రమణ, డి.ఇ స్వామి, జిల్లా టూరిజం అధికారి ఎన్. నారాయణ రావు, ఎ.ఇ సీతారామ్, వర్క్ ఇన్స్పెక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పని చేస్తాం : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస: ప్రజల కోసమే తాము పని చేస్తామని, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడానికి అన్ని వేళల సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీ సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నామని, కె.టి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కొంత అలస్యమైనా త్వరలో పూర్తిస్థాయిలో రహదారులు, కాలువలు నిర్మాణం చేపట్టి ప్రజలకు కానుకగా అందజేస్తామన్నారు. విస్తరణ పనుల వలన వ్యాపారస్తులకు, ప్రజలకు కొంత అసౌకర్యం కలిగించామని, దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రజల సంక్షేమమే వైసీపీ ధ్యేయమని అన్నారు. ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పెద్ద ఎత్తున సంక్షేమాన్ని అందిస్తున్నారని అన్నారు. పుట్టిన పిల్లవాడి నుంచి పండు ముసలివాళ్ల వరకు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన జగనన్నదేనన్నారు. గతంలో విద్యాలయాలు ఎలా ఉండేవో ప్రతి ఒక్కరికి తెలుసునని, పాఠశాలలు బాగుచేసే పని ఏప్రభుత్వం ఆలోచించలేదని, కాని ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేశాక నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారని అన్నారు. చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల వెల మళ్లీ అబద్దాలు మీకు చెప్పి లోబరుచుకోవాలని చూస్తున్నాడని అన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు అప్పుడు చేయలేనిది ఇప్పుడు ఎలా చేస్తాడని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే జగనన్న ఇస్తున్న పథకాలు అన్ని మూలన పడేస్తాడని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, పలాస ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్, మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రబాబు, వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బొర క్రిష్ణారావు, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, పలాస ప్రభుత్వాసుప్రతి అభివృద్ధి కమిటీ చైర్మన్ భవానీ, వైసీపీ పట్టణాధ్యక్షులు సింహాచలం, బల్ల శ్రీనివాస్, తహశీల్దార్ మధుసూధనరావు, మల్లా భాస్కర్, పి.కె.శ్రీను పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడును కలిసిన లక్ష్మీదేవి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడును గురువారం శ్రీకాకుళం మాజీ శాసన సభ్యులు గుండ లక్ష్మీదేవి కోటబొమ్మాళి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శ్రీకాకుళం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నియోజకర్గంలో ప్రతిఇంటికి చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని అమెకు అచ్చెన్నాయుడు సూచించారు. అలాగే కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలో పలువురు టీడీపీయువ నాయకులు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లొట్టి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి భవిష్యత్ గ్యారెంటీ ప్రతాలను అందజేయాలి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బూత్‌లెవన్ ఇన్‌చార్జీలు ప్రతీ ఇంటికి వెళ్ళి పార్టీ అందించబోయే పథకాలను ప్రమాణపత్రం ద్వారా ప్రజలకు అందించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గ టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్‌లెవెల్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబునాయుడు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫథకాలు ఇవీయని బూత్‌లెవెల్ ఇన్‌చార్జీలు ప్రతీ ఇంటికి వెళ్ళి భవిష్యత్‌కు గ్యారెంటీ పత్రాలు అందజేయాలని ఆయన సూచించారు. తెలుగుదేశం పార్టీ ఇస్తున్న ఐదుకోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకి గ్యారెంటీ బాబు గ్యారెంటీ పథకాల ద్వారా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారన్నారు. మహాశక్తితో మహిళలకు భరోసాగా నిలుస్తారన్నారు. జగన్ రాష్ట్రానికే ప్రమాధకరమని సీఎం జగన్‌ని సాగనంపండన్నారు. అనంతరం పార్టీ కార్యాలయ అవరణలో నూతనంగా నిర్మించిన అన్నక్యాంటీన్ సముదాయంగల షెడ్‌ను అచ్చెన్నాయుడు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు,

మాజీఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామక్రిష్ణ, వెలమల కామేశ్వరరావు, పార్టీ నాయకులు కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, దేవాది సింహాద్రి, గొండు లక్ష్మణరావు, రెడ్డి అప్పన్న, బగాది శేషు, పినకాన అజయ్‌కుమార్, నంబాళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. కాగా ఇటీవల జరిగిన సంతబొమ్మాళి పంచాయతీ ఎన్నికల్లో 12వవార్డు మెంబర్‌గా గెలిపొందిన టీడీపీ నాయకురాలు చమళ్ళ అనసూయమ్మకు అచ్చెన్నాయుడు పార్టీ నాయకులతో కలిసి పార్టీ కండువవేసి ఘనంగా సన్మానించారు.

వార్డు మెంబర్‌కు సన్మానం చేసిన అచ్చెంనాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలో ఇటీవల జరిగిన 12వ వార్డు సభ్యులు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారు అయిన శమళ్ళ అనసూయమ్మను రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం సన్మానం చేశారు. 12వ వార్డు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారు అనసూయమ్మకు అనుకూలంగా ఎన్నికల్లో ప్రచారంచేసి, గెలిపించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు అచ్చం నాయుడు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

వైవీ సూర్యనారాయణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : ప్రముఖ వై.యస్.ఆర్.సి.వి నాయకులు వై.వి. సూర్యనారాయణ జన్మదిన వేడుకలు. అరసవిల్లిలో వారి స్వగృహమందు పార్టీ ప్రతినిధులు, అభిమానులు శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కళింగవైశ్య కార్పోరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు హాజరై మాట్లాడుతూ వై.వి. సూర్యనారాయణ తండ్రి స్వర్గీయ ఎచ్చెర్ల అప్పన్న రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకొని పంచాయితీ సర్పంచ్ గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి అనూహ్యరీతిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నుకోబడి జిల్లా సర్వతోముఖా భివృద్ధిలో ముఖ్యపాత్ర వహిస్తూ రాష్ట్ర సమగ్రఅభివృద్ధిలో స్థానం సాధించారన్నారు. ఆయన పరిపాలనా దక్షత - కృషి నిదర్శనమని ఇప్పుడు ఆయన కుటుంబం నుండి మూడవ తరం రాజకీయ వారసత్వంగా ఆయన కోడలు దివ్యశ్రీధర్ శ్రీకాకుళం రూరల్ జెడ్.పి.టి.సిగా సేవలందించడం హర్షణీయమని తెలిపారు. వై.వి. సూర్యనారాయణ కలకాలం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్థిల్లాలని ఆయన అభిమానులు అరసవిల్లి శ్రీ సూర్యనారాయణస్వామి వారి దేవాలయంలో పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.తాతబాబు, ఎ.లక్ష్మీనారాయణ, డి.అజిత్‌కుమార్, టి.శివప్రసాద్, ఆర్.అప్పలసూరి, యు.గోపాలరావు, కృష్ణ, టి. శ్రీపతి, టి. రవికుమార్, ఆర్. శ్రీను, బి.చంద్రశేఖర్, ఆర్. గోవిందరావు, ఆర్. యర్రయ్య, ఎస్.వి.రమణ, ఆర్.రమణమూర్తి, జి.నందకుమార్, బి.అప్పన్న, ఆర్. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

అందరివాడు నర్తు రామారావు

విశాలాంధ్ర-సోంపేట : శాసనమండలి సభ్యుడు నర్తు రామారావు ఒక సామాజికవర్గానికి లేదా ఒక రాజకీయపక్షానికి చెందినవాడు కాదని ఆయన అందరివాడు అని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం కంచిలిలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రామారావు దంపతులతో పాటు ఎఎంసి చైర్మన్ బదకల మోహనరావు, పిఎసిఎస్ చైర్మన్ గుమ్మడి రాందాసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు రాష్ట్ర యాదవ సంఘ ప్రతినిధి నర్తు నరేంద్రయాదవ్, సాలిన ఢిల్లీ యాదవ్, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కొల్లి ఈశ్వరరావు, సోంపేట జెడ్పీటీసీ తడక యశోద జోగారావు, కంచిలి జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, మాజీ ఎంపీపీ పిన్నింటి తిలక్, డి.పురుషోత్తం యాదవ్ తదితరులు మాట్లాడారు. దశాబ్దాలుగా రాజకీయాల్లో అకుంఠిత దీక్ష, పట్టుదలతో కృషి చేసి అంచెలంచెలుగా ఎదిగిన నర్తు రామారావు నిజమైన ప్రజాసేవకుడని, ఎక్కడ ఏ కష్టం వచ్చినా ఎవరికి ఏ బాధ కలిగినా తాను ఉన్నానంటూ సహాయం చేసే మంచి గుణమున్న మహారాజు అని కొనియాడారు. అటువంటి ప్రజాసేవకునికి ముఖ్యమంత్రి జగన్ స్వతహాగా గుర్తించి వైసీపీ తరపున ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులతో ఆయురారోగ్యాలతో రామారావుకు మంచి భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. అలాగే బదకల మోహనరావు, గుమ్మడి రాందాసులు కూడా రాజకీయాల్లో చిత్తశుద్ధితో సమర్ధవంతంగా పని చేసి నిరంతరం ప్రజల పక్షాన పోరాడేవారని అన్నారు. దట్టి అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాలిన లక్ష్మణమూర్తి, కడియాల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదిక కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం, క్లస్టర్2 వెలమల రాజేంద్ర నాయుడు, యూనిట్-7 గుండ రామకృష్ణ పరిధిలోగల పంచాయితీ టెక్కలిపాడు గ్రామం ప్రజా వేదిక కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు -నరసన్నపేట ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్స్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రణస్థలంలో పర్యటించనున్న ఎస్సీపీసీఆర్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఈనెల 8, శుక్రవారం రణస్థలం మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సిపిసీఆర్) సభ్యులు డాక్టర్ గొండు సీతారాం పర్యటించనున్నట్టు రణస్థలం ఐసి డిఎస్.సి.డి.పి.ఓ.సిహెచ్.ఝాన్సి తెలిపారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె సంభందిత పర్యటన వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం రణస్థలంకు చేరుకోనున్న ఆయన ఉదయం 9.30 ని.లకు మండలంలోని కొన్ని అంగన్వాడీ కేంద్రాలు పరిశీలించనున్నారు. 10.30 ని.లకు రణస్థలం స్థానిక కళ్యాణ మండపం లో బాల్య వివాహాలు నిరోధక చట్టం 2006, జి.ఓ.నెంబర్ 31 పై స్థానిక ప్రజా ప్రతినిధులు ,గ్రామ సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ, విద్యా, ఆరోగ్య కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది, అధికారులకు నిర్వహించనున్న అవగాహనా కార్యక్రమంలో పాల్గొనున్నారు, మధ్యాహ్నం 12.30 ని.లకు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పని తీరును పరిశీలించనున్నారు, 2.30 ని.లకు సమయానుకూలంగా మండలంలోని వివిధ ప్రభుత్వ స్కూళ్ళు, కె.జి.బి.వి.స్కూళ్ళు, సంక్షేమ హాస్టల్, మోడల్ స్కూల్ ను సందర్శించే అవకాశం ఉందని అనంతరం సాయంత్రం రోడ్ మార్గాన ఆయన మంగళగిరికి పయనం కానున్నట్టు ఝాన్సి తెలిపారు.

ఆర్థిక సహకారం

విశాలాంధ్ర-మెళియాపుట్టి: శ్రీకాకుళం జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రేవ. పి. కృపానందం అధ్యక్షతన పది వేలు రూపాయిలు ఆర్థిక సహకారం అందించారు. శ్రీకాకుళం జిల్లా మెళియాపుటి మండలం తంగిని గ్రామంలో పాస్టర్ సవర రామారావు భార్య కస్తూరమ్మ ఇటీవల కాలంలో మృతి చెందారు. వారి మేనిఫెస్టోలో రాసుకున్న ప్రకారముగా పాస్టర్ గానీ, వారి భార్య గానీ చనిపోయినప్పుడు వారి కుటుంబానికి పది వేలు రూపాయిలు ఆర్థిక సహకారం అందిస్తామని తెలియపరచిన రీతిగా గురువారం ఆయనకు పదివేలరూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు రెవ పి. కృపానందంతో పాటు సెక్రటరీ కె.వి. సాల్మన్, జాయింట్ సెక్రెటరీ ఎం.వి. జోసెఫ్, ట్రెజరర్ ఎన్. విచిత్రో, రెవ. ఇశ్రాయేలు, చంద్రపాల్, మోహనరావు, రెవ.ఏలీయా, రెవ. అనిల్ రాజు తదితరులున్నరు.

ఉపాధ్యాయుల సేవలు ప్రశంశనీయం

- వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సర్పంచ్ పూడి వరప్రసాద్

విశాలాంధ్ర-కవిటి: ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమని మండల ఉపాధ్యక్షులు పూడి నేతాజీ,స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు చేపట్టి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామస్తులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.వి.రమణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విధులు చేపట్టి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు అర్జునుడు, జయరాం, జానకిరావు, శ్రీలత, సునీల్, జానకిరామ్, ఊర్మిళా కుమారి, ఢిల్లీశ్వరరావు, గోపి, లహరి లకు సాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు నేతాజీ మాట్లాడుతూ సమాజాన్ని తీర్చదిద్దే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పుష్పలత, దిక్కల వెంకటరమణ, చలపతి, పాండవ కిరణ్, లక్ష్మీనారాయణ, బి నీలాచలం, మున్ని బేగం, ఉషారాణి, మన్మధరావు, గ్రామస్తులు పూడి వెంకటేశం, భావన నారాయణమూర్తి, దిక్కల బాబురావు, భావన నూకరాజు, మార్పు అశోక్, పూడి లోకనాథం, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లంబోధర... తగ్గేదేలే...!

- పెరిగిన డిమాండ్... - ఏర్పాట్లలో నిర్వాహకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : గణపతి బొప్పా మోరియా అంటూ సాగే ఆధ్యాత్మిక, ఐక్యతా ఉత్సవానికి ఇంకా 10రోజులు మాత్రమే ఉంది. కోవిడ్ నిబంధనలు కారణంగా ఆ మూడేళ్ళలో వినాయక చవితి సందడి జిల్లాలో బాగా తగ్గినట్టే కనిపించింది. ప్రస్తుతం కొవిడ్ ప్రభావం తగ్గిపోవడంతో ఉత్సవాల ఏర్పాట్లలో అందరూ నిమగ్నమయ్యారు. వినాయక విగ్రహాల ధరలు ఈ యేడాది అధికంగా పలుకుతున్నాయి. వీటి తయారీకి వినియోగించే ముడిసరకు, అలంకరణ సామగ్రి ధరలు గతంలో కంటే 50శాతం మేరకు పెరిగాయి. వేరే ప్రాంతాల సామగ్రిని తెచ్చేందుకు రవాణా చార్జీలు, కూలీల రేట్లు అధికమయ్యాయి. వీటన్నింటి ప్రభావం విగ్రహాల పైనా పడుతోంది. ఎక్కువమంది, 10, 12, 14 అడుగుల ఎత్తు విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. 10 అడుగుల విగ్రహాల ధర గతంతో రూ. 10వేలు ఉండగా ఇప్పుడు రూ. 16వేలు వరకు ఉంది. ఎత్తు, అలంకరణను బట్టి ధరలు ఉంటున్నాయి. ఈ విగ్రహాలన్నీ స్థానికంగా మండలకేంద్రంలో తయారు చేసేవే. కొవిడ్ దెబ్బతో విగ్రహాల తయారీపై ఆధారపడిన వారు ఆర్థికంగా చితికిపోయారు. సాధారణంగా విగ్రహాల తయారీని ముందస్తు అర్డరు మేరకు ఆరు నెలల ముందు నుంచే ప్రారంభిస్తారు. 2020, 2021లో కొవిడ్ కారణంగా అప్పట్లో ఏర్పాటు చేసిన ప్రతిమల విక్రయాలు జరగక, పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో కళాకారులు అప్పులపాలయ్యారు. ప్రస్తుతం

తయారీదారుల తగ్గడం విగ్రహాల ధరలు పెరగడానికి మరో కారణం, కొవిడ్‌తో ఆ రెండేళ్ళు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రస్తుతం ఈ వినాయకచవితికి 8 నెలలకు ముందే పనులు ప్రారంభించాం. ఈ సారి విగ్రహాలకు డిమాండు బాగుంది అని కోటబొమ్మాళితో విగ్రహాలను తయారు చేశామని తయారీదారు కాశీనాద్ తెలిపారు.

మండపాల నిర్వహణా ప్రియం : వీధుల్లో మండపాట ఏర్పాటు ఖర్చులు తడిపి మోపెడవుతున్నాయి. 10 అడుగుల వెడల్పు 20 అడుగుల పొడవుతో మండపానికి అయ్యే ఖర్చు రూ. 10వేలకు పైమాటే. విద్యుదర్దీపాలంకరణ, స్టేజి ఇతర పరికరాల కోసం అధనంగా వెచ్చించాల్సిందే. దీనికితోడు తాత్కాలిక విద్యుత్ సరఫరా, ఇతర అనుమతుల కోసం నిర్ణీత రుసుములు చెల్లించాల్సిందే. విగ్రహాల ధరలు గతంలో కంటే బాగా పెరిగాయి. మండపాల వద్ద ఉత్సవాల్ని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహిస్తాం అని కోటబొమ్మాళికి చెందిన నిర్వాహకుడు నేతింటి వెంకటరావు తెలిపారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- రాష్ట్ర ప్రజానీకం సంక్షేమమే సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయం
- పార్టీలకతీతంగా సామాజిక పింఛన్ల పంపిణీ
- ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: కులం, మతం, వర్గం, ప్రాంతం వంటి వాటికి అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అమల అవుతున్నాయని శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డు లో అర్హులైన వారికి కొత్తగా మంజూ రైన పింఛన్లకు పంపిణీ చేశారు. ఆమదాలవలస మండలం మరియు మున్సిపాలిటీకి సంబంధించి నూతనంగా 267 పింఛన్లు మంజూరు అయ్యాయి. వీటిని గురువారం స్పీకర్ చేతులమీదుగా అందజేశారు. మధ్యవర్తులు లేకుండా,దళారీ వ్యవస్థకు దూరంగా గ్రామాల్లో సామాజిక పింఛన్లు పొందటంతో, అర్హులైన వారు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఒకప్పుడు సామాజిక పింఛన్ ఒక పార్టీ వర్గానికి చెందినవారికే అధికంగా దక్కేవన్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం గా అధికారం చేపట్టిన అనంతరం, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు వెల్లువలా చేరుతు న్నాయన్నారు. గతంలో పింఛన్లు పొందేందుకు గ్రామ నాయకుల చుట్టూ, మండల కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండేవన్నారు.నేడు గ్రామ స్థాయిలో సచివాలయాలు ద్వారా నేరుగా పలు సేవలు ప్రజలకు అందుతు న్నాయన్నా రు. ప్రతి పథకానికి అర్హులైన వారిని గుర్తించే విధంగా గ్రామ వాలంటీర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారన్నారు. పేదలకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, మానసిక వైకల్యం కలిగిన వారిని ప్రతి గ్రామంలోనూ గుర్తిస్తున్నా రన్నారు. వీరికి ప్రతి నెల 1వ తేదీ నాటికి సామాజిక పింఛన్లకు కింద నగదు జమచేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామమూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, బొడ్డేపల్లి అజంతా కుమారి, పి ఏ సి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, సచివాలయాల కోఆర్డినేటర్లు బొడ్డేపల్లి నిరంజన్ బాబు, అత్తులూరి రవికాంత్, సర్పంచులు చిలకలపల్లి సురేష్, ఎన్ని రామచంద్రయ్య, గురువుబెల్లి నీలారావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బోర చిన్నమనాయుడు, దుంపల శ్యామలరావు, మామిడి రమేష్ కుమార్, సంపత్ రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతి పాఠశాలలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం కేంద్రంలో స్థానిక రవీంద్ర భారతి పాతపట్నం పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిట్టి కన్నయ్యలు, చిన్నారి గోపికలు వేషధారణలతో విద్యార్థులు సందడి చేశారు. పాఠశాల ఆవరణ అంతటా బృందావనాన్ని మైమరిపించేలా అలంకరించారు. కార్యక్రమంలో భాగంగా రాధాకృష్ణుల ప్రతిమలకు ఉయ్యాలలూపి వేడుకను ప్రారంభించారు. పాఠశాలలో ఉట్టి మహోత్సవంలో భాగంగా ఉట్టిని కొట్టేందుకు పాఠశాల చిన్నారులు ఎంతో పోటీపడ్డారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పిందని, కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఈ కృష్ణాష్టమి అని దుష్టశిక్షణ శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేసిన కృష్ణభగవానుడు మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన అని తెలియజేస్తూ రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ యం.ఎస్.మణి కృష్ణాష్టమి శుభాకాంక్షలను తెలియజేశారు. భాగవతం మన సంస్కృతి సాంప్రదాయాల ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ వేడుకలు అద్దం పడతాయని తెలుపుతూ, చిన్నారులకు చిలిపికృష్ణుడుగా, తల్లులకు బాలకృష్ణుడుగా, పెద్దలకు గీతాకారునిగా శ్రీకృష్ణుడు మనందరికీ ధర్మ సందేశాన్ని అందించారని ఉత్తరాంధ్ర రవీంద్రభారతి పాఠశాలల ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్ తెలిపారు. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి అని పాఠశాల ప్రిన్సిపాల్ బి ప్రభాకర్ అన్నారు .విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు శ్రీకృష్ణుని చెరసాలలో జననం అనే నాటక ఘట్టం,శ్రీకృష్ణుని బాల్య క్రీడలు ఎంతో కనువిందు చేసాయి. ఇంత గొప్ప వేడుకను నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు,తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమములో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్నగిల్లు తున్న సామాజిక తనిఖీ..!

- ఉపాధి మేట్లు తోనే బినామీ మస్టర్లు
- ఫీల్డ్ అసిస్టెంట్లు దె పెత్తనం... - అధిక్కారం తో శ్రమ దోపిడికి

విశాలాంధ్ర-ఆమదాలవలస: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో దారిద్రరేఖకు దిగువున ఉన్న వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కానీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. పథక ఉన్నతిని, పేదవారి ఆర్థి క అభివృద్ధిని కొందరు అధికారులు, పాలకులు నీరుగార్చే విధంగా తయారు చేశారనటంలో అతిశయోక్తి లేదు. క్షేత్రస్థాయి లో పథకాన్ని పేదలకు అందించినట్లే అందించి బినామీ మాస్టర్లు తో వారి శ్రమను దోచు కుంటున్నారని పలువురు ఆవేదన చెందు తున్నారు. ప్రతి ఏటా సామాజిక తనిఖీ లు నిర్వహించి దోపిడీకి గురైన మొత్తాన్ని బాధి తులతో ప్రభుత్వానికి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవలసి ఉంది. అయినప్పటికీ తనిఖీ అధికారులే ప్రలోభాలకు లోనై, అధికార ఒత్తిడితో సామాజిక తనిఖీలను నీరుగారుస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సన్న గిల్లిన సామాజిక తనిఖీలకు కష్టపడిన ప్రజల శ్రమను పెత్తందారులు డబ్బు రూపంలో దోచుకుంటున్నారు. మండలంలో 30 గ్రామ పంచాయతీలు, 6,800 మంది ఉపాధి కూలీలు ఉన్నారు. వీరిలో నిత్యం పనికి వెళ్లే వారి సంఖ్య సగానికి తక్కువే ఉంటుంది. అయినప్పటికీ 2022 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు సుమారు 8 కోట్ల రూపాయలు పనులు జరిగాయి. పంట కాలువలు, చిన్న చిన్న రహదారులు, సాగునీటి కాలువలలో జంగిల్ క్లియరెన్స్ తో పాటు గృహ నిర్మాణాలకు, రైతు వారి పొలాల గట్లు సరిచేసుకునేందుకు, మొక్కలు నాకెందుకు అన్ని వినియోగిస్తారు. ఎంతో ఉన్నతంగా ప్రభుత్వ పథకాన్ని ప్రవేశ పెట్టినప్పటికీ, పథకానికి పట్టిన చీడపు రుగులు వాటిని ఎప్పటికప్పుడు కొట్టుడు కొడుతూనే ఉన్నాయని బహిరంగ వింత ఉంది.8 కోట్ల రూపాయల పనులు మండ లంలో ఎక్కడా కనిపించవు. సామాజిక తనిఖీలకు వచ్చే కొంతమంది ఆ ప్రాంతంలో ఉన్న నూడిల్స్ షాపులు వద్ద స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి మద్యం సేవించినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. పొడుగు చొక్కా ల జేబుల్లో చేరిందని విమర్శ ఉంది. గత నెల 17 నుంచి రోజుకు మూడు గ్రామాలు చొప్పున గ్రామ సభలు నిర్వహించి ఆమోదం పొందిన పనులు, పనిచేస్తున్న కూలీల సంఖ్య, వారికి చెల్లించిన మొత్తాలను గ్రామ సభలో చదివి గ్రామస్తులు ఆమోదంతోనే మండల సామాజిక తనిఖీల్లో వివరించి లోటుపోట్లను సరి చేయాలి. మేట్లు వేసే బినామీ మస్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల పెత్తందారి తనంతో కష్టపడే వారితో శ్రమ దోపిడీకి గురవుతుంది. ప్రశ్నించే కూలీలకు తరువాత వారం పని కల్పించడం లేదని విమర్శ వినిపిస్తుంది. ఉదాహరణగా కొత్తవలసలో నాగవల్లి నది గట్టు పనులు చేసి వాటిని మంజూరు కాని బట్టి పని గా గుర్తించడంపై గ్రామస్తులు నిరసన తెలిపారు. అయిన ప్పటికీ పాలకుల కొనసానల్లో పనులు జరిగిపోయాయి ఆ మొత్తాలను పెద్దల సమక్షంలో పంచుకున్నట్లు తెలిసింది. దీనికి సహకరించిన ఫీల్డ్ అసిస్టెంట్ మేట్లు టి ఏ లు ఇతర అధికారులు బాధ్యత వహించాల్సి ఉంది. అలాగే దూసి పంచాయతీలో సుమారు 8 లక్షల రూపాయల పనులు అక్రమాలు జరిగాయని అందుకు సహక రించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ అక్కడ తనిఖీలు అప్పుడే నీరుగార్చేందుకు వ్యూహాలు రచించారు. గత ఏడాది జరిగిన సామాజిక తనిఖీలు సుమారు రూ.7.24 లక్షల రూపాయలు అక్రమాలు బయట పడినప్పటికీ కనీసం పైసా కూడా అధికా రులు రికవరీ చేయలేదు. గ్రీన్ ప్లాంటేషన్ మొక్కలు లేని దగ్గర రీ ప్లాంటేషన్ చేయాలని అప్పుడు అధికారి ఆదేశించారు. ఎక్కడ ఒక రీ ప్లాంటేషన్ జరిగిన దాఖలాలు లేవు. ఏది ఏమైనా సామాజిక తనిఖీల్లో కష్టపడే పనివారికి న్యాయం చేయాల్సిన అధికారులు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా పనులు చేయాల్సి ఉంది.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి : పార్టీలకతీతంగా వైయస్సార్సీపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని జిల్లా పరిషత్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కవిటి మండలంలో నూతనంగా మంజూరి కాబడిన వైయస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు చేతులు మీదుగా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మ కార్మికులు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్థులకు ప్రభుత్వం ప్రతినెలా పింఛన్లు 1వ తారిఖున ఉదయం వాలంటీర్లు అందిస్తున్నారని అన్నారు.టీడీపీ హయాంలో వెయ్యి రూపాయలుగా ఉన్న పింఛన్లను, వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2,250 వేల రూపాయలకు పెంచిందని అన్నారు.ఆ తర్వాత 2022 జనవరిలో దీన్ని 2,500 వేల రూపాయ లకు పెంచిందని, ఇక ఈ ఏడాది జనవరి నుంచి దీన్ని 2,750 వేల రూపాయలు పెంచారని అన్నారు. కుల, మత,ప్రాంత తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని, అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలను పొందలేని వారిని గుర్తించి వారికి కూడా ప్రభుత్వ సాయం అందేలా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, ఎఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణ రావు, పిఏసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహు, మండల కోప్షన్ సభ్యులు పాండవ చంద్ర శేఖర్, రెడ్డిక జేఏసీ సెక్రెటరి భార్ల నాగభుషణం, కుమార్ మోహన్ రెడ్డి, మురపాల లచ్చయ్య, టీవీ రమణ, సంతోష్ బెహర, ఎంపీడీవో పి సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖ అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ జోడో యాత్రకు సంఘీ భావ యాత్ర

విశాలాంధ్ర-అరసవల్లి: రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ప్రారంభించి ఒక్క సంవత్సరం కాలం పూర్తయిన సందర్భంగా గురువారం నగరంలో గల ఇందిరా విజ్ఞాన్ భవన్ వద్ద నుండి రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ ఆ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మతోన్మాదం, ప్రాంతాల మధ్య విద్వేషం, కులాల మధ్య చిచ్చు, దేశ సంపదను, ఖనిజ సంపదను కార్పొరేట్ వ్యవస్థకు దారా దత్తం చేస్తుందన్నారు. అలాగే రాష్ట్రాల్లో రిజర్వేషన్ పేరుతో కులాల మధ్య గొడవలు, సమాఖ్య వ్యవస్థను హిందూ తత్వంగా మార్చాలని బిజెపి కుట్రలను తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి బిజెపి ప్రభుత్వం అనేక మైన కుట్రలకు పాల్పడుతుందని వాటిని తిప్పుకొట్టేందుకు మా నాయకుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుదీర్ఘ పాదయాత్రను చేయడం ప్రజలతో మమేకమై వారి కష్టనష్టాలను, పేద మధ్యతరగతి కుటుంబాల ఆవేదన, దేశంలో పెరుగుతున్న ధరలను పేద మధ్యతరగతి కుటుంబాలు అనుభవిస్తున్న కష్టాలను తెలుసుకునేందుకు దేశంలో ప్రాంతాల మధ్య కులాల మధ్య మతాల మధ్య సామరస్యాన్ని చాటి చెప్పేం దుకు ఈ పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. ఒక సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా దానికి సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశేళ్ల గోవింద మల్లిబాబు, అంబటి కృష్ణారావు, పైడి నాగభూషణ్ రావు, పేడాడ పరమేశ్వరరావు,బస్వా షణ్ముఖరావు, కొత్తకోట సింహాద్రి నాయుడు, కొత్తకోట లక్ష్మి, తెంబూరు మధుసూదన్ రావు, కెవిఎల్ఎస్ ఈశ్వరి, సిహెచ్ గాంగేయ్య, మామిడి సత్యనారా యణ, కొండలరావు భేరీ వెంకటరమణ తిర్రి శాంతారావు, లఖినేన సాయిరాం, అంబటి దాలి నాయుడు, బొత్సా రమణ దాలయ్య, అప్పారావు లఖినేన సునీల్ దన్నాన భోగి నాయుడు, ఆబోతుల వెంకట్ నాయుడు గంగు కొండలరావు సనపల వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

టెండర్లకు మరో రెండు నెలలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : నిర్లక్ష్యంతో బాహుదా వంతెన కూలిపోవడంతో కొత్త వంతెన నిర్మాణం జరపాలనే ప్రతిపాదనల మేరకు ఆర్. అండ్.బి అధికారులు గురువారం వంతెన ప్రాంతాన్ని సందర్శించారు. పాత వంతెన మరమ్మత్తు పనులు, కొత్త వంతెన నిర్మాణ హద్దులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ సుధాకర్ మాట్లాడుతు అంచనాలు రూపొందించామని మరో రెండు నెలల్లో టెంటర్ల ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. పాత వంతెన సగభాగం కూలిపోవడంతో తాత్కాలిక మరమ్మత్తులతో వంతెన వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని, ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు తప్ప మరే ఇతర వాహనాలు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏ.ఈ మోహనరావుకు సూచించారు. పోలీస్ శాఖకు విషయం తెలిసి నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. కొత్త వంతెన నిర్మాణానికి ప్రభుత్వం ఇరవై కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు.

జిల్లా స్థాయి ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం.. జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం కార్యాలయంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.పి.యమ్ రేవతి మాట్లాడుతూ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా సాగు అవుతున్నది అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఎంతవరకు చేస్తున్నారు మొదలైన విషయాల గురించి కేడర్ అందరికీ కూడా రివ్యూ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను చేస్తున్న రైతులను తప్పనిసరిగా ఈ క్రాప్ పంట నమోదు తప్పనిసరిగా చేయించాలని తెలిపారు. రైతులతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పంట చివరి దశ వరకు ప్రోటోకాల్స్ అన్నీ కూడా పాటించేలా క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేయాలని అన్నారు. అలాగే క్యాడర్ కాంపాక్ట్ మోడల్ బ్లాక్స్ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో శతశాతం మోడల్ పద్ధతిలో బహుళ పంటల సాగు మరియు పంటల వైవిధ్యత కనిపించేలా పనిచేయాలని సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.పి.ఎం ధనుంజయరావు మరియు సిబ్బంది ఐ.సి.టి యస్.యఫ్ శివ, డి.పి.పి చంద్రబాను, యస్.యఫ్.ఏస్ శ్రీనివాస్, గోవిందరెడ్డి, బాబాజీ, శివాజీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలని అచ్చెంనాయుడుకు వినతి

ఆర్టీసీ అధికారులను ఆదేశించిన అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం డి.మరువాడ గ్రామానికి ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు కు, సంతబొమ్మాలి మండలం మత్స్యకార సంఘం నాయకుడు, మండలం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సూరాడ ధనరాజు విజ్ఞప్తి చేశారు. గత కొద్దిరోజుల నుంచి టెక్కలి ఆర్టీసీ డిపో నుంచి, కోటబొమ్మాలి సంతబొమ్మాలి మీదుగా డి మరువాడ వస్తున్న ఆర్టీసీ బస్సులు ఆగిపోయాయని, దీంతో తీరప్రాంత గ్రామాలకు చెందిన, ప్రజలు ప్రయాణం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అచ్చంనాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన అచ్చంనాయుడు టెక్కలి ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఫోన్ చేసి డి మరువాడకు బస్సు పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో ఆర్టీసీ బస్సు పునరుద్ధరించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నారని మత్యకార సంఘం నాయకుడు ధనరాజు తెలిపారు.

అన్నా క్యాంటీనుకు రూ.లక్ష ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : స్థానిక మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ అవరణలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీనుకు విశాఖపట్నం పెద్దవాల్టేర్, దక్షిణ నియోజక వర్గంకు చెందిన జీ.వి. రామచంద్రరావు గురు వారం లక్షరూపాయిలను అన్న క్యాంటీన్కు అంద జేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు మండల పార్టీ కార్యాలయంలో లక్ష రూపాయిల చెక్కును రామచంద్రరావు అందజేశారు. అన్న క్యాంటీను ద్వారా వందలమంది పేదలకు రూ. 5లకే రుచికరమైన భోజనం అందించటం జరుగుతుందని, అలాంటి అన్న క్యాంటీనుకు తన వంతు సహాయసహకారం అందించటం సంతోషకరంగా ఉందని రామచంద్రరావు తెలిపారు.

తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్ర ఉనికిని ప్రపంచవ్యాప్తం చేసారని, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హయంలో రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానం కల్పించి విశేషమైన పథకాలను అందించారని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆదేశాలమేరకు మున్సిపాలిటీ 4,5 వార్డుల కౌన్సిలర్లు గేదెల శేఖర్, నారాయణ బెహరాల ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకిరావుల పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి తదితరులు పాల్గొని మహిళలను చైతన్య పరిచారు. ఆ ప్రాంత మహిళలను సమావేశ పర్చి మహిళా శక్తి పథకాలను గూర్చి వివరించి, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళాభివృద్ధికి చేపట్టిన చర్యలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తగిన మెజార్టీ కల్పించి, నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసేందుకు తోడ్పడాలని కోరారు. ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసి మహిళాశక్తి పథకాలు వివరించారు. 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ.దిలీప్, బత్తిన కృష్ణయ్య, మహమ్మద్ జిలానీ, మల్లా సిద్ధార్థ, రెయ్యి భాగ్యం, కోరాడ లక్ష్మీ, బంకూ బెహరా, మోహన్ బెహరా, కోటి, రంగాల శ్రీను, కాయ శ్రీను, బచ్చు శంకర్, బచ్చు దొరా, రాహుల్ సాహు, నరేష్ గౌడో, బైరీ బెహరా, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మండల పరిధిలో బాబు షూరిటీ కార్యక్రమం

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు: మండలం పరిధిలో బాబు షూరిటీ కార్యక్రమన్ని నరసన్నపేట మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు ప్రతి రోజు వెళ్లే కార్యక్రమంలో క్లస్టర్- 6, భద్రి యూనిట్ పరిధిలో గుమ్మపాడు పంచాయతీ గోపాలపురం, బొమ్మికపేట, వెంకటాపురం క్లస్టర్ పరిధిలో సత్రం మరియు కేలవలస మరియు అలుదు క్లస్టర్ పరిధిలో అలుదు, బుడితి క్లస్టర్ పరిధిలో చీడిపూడి గ్రామాల్లో గృహాలకు స్వయంగా వెళ్లగా కరెంటు బిల్లులు అధికంగా వస్తున్నాయని గ్రామ ప్రజలు గగ్గులో పెడుతున్నారు. సూపర్ సిక్స్ మేనిఫెస్టో గురించి వివరించి వాళ్ళ మొబైల్ నెంబర్ తీసుకొని ఫ్యామిలీ డీటెయిల్స్ ఫిల్ చేసి తదుపరి టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రామిస్ చేసి, పార్టీ ఇచ్చిన ప్రొఫార్మా లో వాళ్ల అర్హత పొందిన నగదు బదిలీ వివరాలు పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలు చల్ల ఆనందరావు, పట్ట ఉమామహేశ్వరావుతో పాటు టిడిపి నాయకులు శిమ్మ రామకృష్ణ, నక్క తవిటినాయుడు, బొల్ల మోహనరావు, కళ్యాణం శివ, కింజరాపు రామారావు, యూనిట్ ఇన్చార్జ్ పొన్నాన. శంకరావు, శిమ్మ వాసు, బుక్క లోకేష్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, యువత పాల్గొన్నారు.

గోశాల నిర్వహణకు రూ.54వేలు వితరణ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణ సమీపంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వానప్రస్థాశ్రమంలో గోశాల నిర్వహణ కోసం సోంపేటకు చెందిన సాన శ్రీనివాస రావు, హైమావతి దంపతులు 54వేల రూపాయలను విరాళంగా అందజేసినట్లు సీతయ్య ఫౌండేషన్ ప్రతినిధి గుల్ల రమేష్ తెలిపారు. గోశాలలో గల పశువులకు నిత్యం దాణా ఖర్చుల నిమిత్తం ఏడాది కోసం ఈ మొత్తాన్ని అందించిన శ్రీనివాసరావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

భవాని సన్నిదానం నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుబద్ర గ్రామంలో నిర్మాణం అవుతున్న శ్రీ శ్రీ శ్రీ దుర్గాభవాని సన్నిధానంకు బోరుభద్ర గ్రామానికి చెందిన ఎన్ని భాస్కర రావు గారు 5016 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. నగదను ఆ సన్నిధాన గురుభవాని కొప్పల రవి భవానికి అందజేసారు. ఈ కార్యక్రమంలో లోళ్ళ అప్పారావు, బుసకల చిన్నప్పన్న, జగన్నాథం, రాజారావు, కృష్ణారావు, తదితర భవాని భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని వివిధ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గురువారం మండలం లోని పెద్ద ఎర్ర గోవింద పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ప్రధానోపాధ్యాయులు దేవదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్రీకృష్ణుడు, గోపికల వేశధారణలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు ఉట్టిని పలగొట్టి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

రైతుల ఇబ్బందులపై అవగాహన

విశాలాంధ్ర-పలాస: గేదల సంతానోత్పతి పై రైతులు అవగాహనా కలిగి ఉండాలని డిప్యూటీ డైరెక్టర్ డా. వి. జయరాజ్ అన్నారు. గురువారం పలాస ఏరియా పశు వైద్యశాలలో ఆవులు మరియు గేదెలలో సంతానోత్పత్తి సమస్యపై వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (ఏటిఎంఎ)తో కలిసి నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు సంతానోత్పత్తి సమస్యలతో రైతులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను తెలియజేసారు. అలాగే నివారణ గురించి కూడా వివరించారు. పశువులు మరియు గేదెలలో పునరుత్పత్తి మరియు దాని ఆర్థిక లాభాల ముఖ్యమైన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, ఉమాభారతి,డాక్టర్ మధుబాబు పాల్గొన్నారు. సమావేశం ను ఏరియా వెటర్నరీ హాస్పిటల్ పలాస అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖర్ రావు నిర్వహించారు.

దేవుడి కాసులతో సర్కారు సోకులా?

- సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద

విశాలాంధ్ర-పొందూరు: కలియుగదైవం వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పిస్తున్న కానుకల రూపంలో వస్తున్న నిధులను వైసీపీ ప్రభుత్వం తిరుపతి అభివృద్ధికి ఎలా వినియోగిస్తారని కృష్ణాపురం ఆనందాశ్రమ పీఠాధిపతి, సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు స్వామి పత్రికాప్రకటన విడుదల చేసారు. టీటీడీ నిధులతో తిరుపతిలో రోడ్లు కాలువలు నిర్మానానికి రూ.400 కోట్లు టీటీడీ నిధులను విడుదల చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేయాల్సిన పనులను టీటీడీ నిధులతో చేస్తారా అని ప్రశ్నించారు. హజ్, మక్కా యాత్రలకు నిధులు విడుదల చేస్తున్న వైసీపీ ప్రభుత్వం తిరుపతి అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదా అని ప్రశ్నించారు. తిరుమల, తిరుపతి దేవస్థానాలకు వస్తున్న భక్తుల ద్వారా ప్రభుత్వానికి బారీగా ఆదాయం వస్తోందని కాని టీటీడీ నిధులు అభివృద్ధి పనులకు వినియోగించడం. సొమ్మొకరిది-సోకొకరిది అన్న చందంగా ఉందన్నారు. అన్యమతస్తులు ముఖ్యమంత్రిగా, టీటీడీ చైర్మన్లుగా ఉంటే పరిస్తితి అలానే ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ నిధులు తిరుమల అభివృద్ధికి దార్మిక అవసరాలకు తప్పి ఇతర కార్యక్రమాలకు ప్రభుత్వం మరలిస్తే హిందూసమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నడకదారి భక్తులకు ఆత్మస్థైర్యం కోసం కర్రలు ఇస్తున్నామని టీటీడీ చైర్మన్ సెలవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలస ప్రాణాలు కోల్పయిన చిన్నారి ప్రాణం తిరిగివస్తుందా. అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఇతర కార్యక్రమాలకు వినియోగిస్తున్న టీటీడీ నిధులు నడకదారిలో భక్తుల రక్షణకోసం వినియోగిస్తే భక్తులకు ఆత్మస్థైర్యం వస్తుందన్నారు.

అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు యూనిఫారం పంపిణీ

విశాలాంధ్ర-పాతపట్నం: మండలకేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అంగనవాడి టీచర్లకు, హెల్పర్లకు, యూనిఫారంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది చిత్తశుద్ధితో చేస్తున్న సేవలు మరువలేనివని, అలాగే బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికారాన్ని బాలింతల ఇంటికి వెళ్ల పంపిణీ చేస్తున్నది అంగన్వాడి సిబ్బందని, ఒక మహిళ గా వారి కష్టాలు నేను చూశారని, విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఎదురవుతాయని ఎవరు ఏమన్నా పట్టుదలతో ఆత్మవిశ్వాసంతో పనిచేయాలని ఆమె వారికి తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో పిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.